10th CLASS
TELUGU
MODEL TEST-2
08.06.2020

# SASI FOUNDATION

A NON PROFIT REGISTERED SOCIETY

VELIVENNU

Marks : 70
Time : 3 Hr. 15 Min.

## COMPOSITE TELUGU PAPER

విద్యార్థులకు సూచనలు :

(1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
(2) ప్రశ్న పత్రము చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి సమయం కేటాయించబడినది.
(3) భాషాంశాలకు సంబంధించిన అతి లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులను ప్రధాన సమాధాన పత్రంలోనే రాయాలి.
(4) భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో రాయాలి.
(5) సమాధానాలు స్పష్టంగాను, సరళభాషలోను ఉండేట్లుగా రాయాలి.

I భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) (12 మార్కులు)

1. ఈ క్రింది అతి లఘు సమాధాన ప్రశ్నలకు అడిగిన విధముగా ఒక పదంలో జవాబులు రాయండి. 8 x 1 = 8 మా

అ) మిత్రుని మర్మము ఇతరులకు తెలుపరాదు - గీత గీసిన పదానికి అర్థం వ్రాయండి.
ఆ) ప్రపంచానికి నాధుడు అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని వ్రాయండి.
ఇ) సజ్జనులతో స్నేహం చేయాలి. గీత గీసిన పదానికి పర్యాయపదాలు వ్రాయండి.
ఈ) కాలం చాలా విలువైనది. - గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.
ఉ) శివుని ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదు- గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.
ఊ) సెలవులకు మేం మా మేనత్త ఊరు వెళ్ళాం. అక్కడి పంట పొలాలు నాకెంతో నచ్చాయి. ఈ వాక్యాలలోని అత్వ సంధిని గుర్తించి రాయండి.
ఋ) త్రినేత్రుడి ఆలయం ఎంతో అందంగా ఉంది. - గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించి రాయండి.
ౠ) నేరం చేస్తే శిక్ష పడుతుంది. - ఇది ఏ రకమైన సంక్లిష్ట వాక్యము.

2. ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, ఆ జవాబును సూచించే పదాన్ని రాయండి. 2 x 1 = 2 మా

అ) విషయాన్ని ఉన్నదాని కంటే ఉక్కువ చేసి చెబితే అది ఏ అలంకారం? ( )
(ఎ) రూపకం (బి) శ్లేష (సి) అతిశయోక్తి
ఆ) 'సుధామ' అనే పదములో గణాన్ని గుర్తించండి. ( )
(ఎ) 'త'గణము (బి) 'భ'గణము (సి) 'జ'గణము

3. ఈ క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయండి. 2 x 1 = 2 మా
(అ) ఘనత (ఆ) పరాకాష్ఠ

II అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

4. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం వ్రాయండి. 1 x 5 = 5 మా

తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
ననువౌ బుద్ధిమొసంగుమీ ప్రజకు దేవా ! భక్తచింతామణీ !

(లేదా)

శివరాజంతట మేల్మిసుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామిని బోలు నాయవన కాంతారత్నమున్ భక్తిగా
రమల్ వాలఁగ జూచి పల్కె "వనితా రత్నంబు లీభవ్యహై
దవభూజంగమ పుణ్యదేవతలు మాతా ! తప్పు సైరింపుమీ !"

5. ఈ క్రింది అపరిచిత పద్యాన్నిచదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 x 1 = 5 మా

అల్పుడెప్పుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమా !

ప్రశ్నలు:

1) అల్లుడు మాట్లాడే తీరు ఎలాంటిది ?
2) సజ్జనుడు ఏవిధంగా మాట్లాడుతాడు ?
3) కంచుమ్రోగునట్లు మ్రోగనిది ఏది ?
4) సజ్జనుడిని కనకంతో కవి ఎందుకు పోల్చాడు ?
5) ఈ పద్యం ఏ శతకం లోనిది ?

6. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 x 1 = 5 మా

ప్రజలలో నైతిక వర్తన, ధర్మ నిరతి నశించాయి. స్వార్థం పెరిగింది. కుల వ్యవస్థ వెర్రితలలు వేసింది. వ్యవసాయానికి, చేతివృత్తులకు ఆదరణలేదు. ఉద్యోగాలపట్ల ఆకర్షణ పెరిగింది. ఉద్యోగాలలో లంచగొండితనం, మోసం పెరిగిపోయాయి. విలాస జీవనం మరిగి జనం పల్లెలు వదిలి పట్టణాలకు ఎగబడసాగారు.

ప్రశ్నలు :

1) ప్రజలలో ధర్మనిరతి ఎందుకు నశించింది?
2) చేతివృత్తులు ఎందుకు విడవ బడ్డాయి?
3) ఉద్యోగాలలో లంచగొండితనం పెరగడానికి కారణం ఏమిటి?
4) జనం పట్టణాలకు ఎందుకు వెళుతున్నారు?
5) పై పేరా ఆధారముగా ఏదేని ఒక ప్రశ్నను తయారు చేయండి.

7. ఈ క్రింది రామయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా అ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆ కాండల పేర్లును రాయండి. 5 x 1 = 5 మా

అ) సముద్రంలో మైనాకుణ్ణి బయటకు రమ్మన్నాడు సాగరుడు.
ఆ) అహల్యాగౌతములు రాముణ్ణి యథావిధిగా గౌరవించారు.
ఇ) విరాధుడు రామలక్ష్మణులను తన భుజాన వేసుకుని తీసుకుని పోసాగాడు.
ఈ) గుహుని ద్వారా గంగా తీరాన్ని దాటారు.
ఉ) తారమాటలను వాలి పెడ చెవిని పెట్టాడు.

III వ్యక్తీకరణ - సృజనాత్మకథ (38 మార్కులు)

అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలు మించకుండా సమాధానాలు రాయండి. 9 x 2 = 18 మా

8. వెన్నెల అంద చందాలను చక్కగా ఆవిష్కరించిన“వెన్నెల” పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.
9. ‘శతకం అనే ప్రక్రియను వివరించండి.
10. గోరంత దీపాలు పాఠ్యభాగ రచయితను గురించి వ్రాయుము.
11. వ్యాస ప్రక్రియను గూర్చి వివరింపుము.
12. చిత్రగ్రీవం తల్లిదండ్రులను గురించి వ్రాయుము.
13. కాలం చాలా విలువైనది ఎందుకు?
14. తన చెప్పుడు మాటలతో కైక మనసును మార్చిన మంధర పాత్ర స్వభావాన్ని రాయండి.
15. రామభక్తునిగా ప్రసిద్ధి పొందిన హనుమంతుని పాత్ర స్వభావమును వ్రాయుము.
16. ధర్మం కోసం నిలబడిన విభీషణుడి పాత్ర స్వభావాన్ని రాయండి.

అ) ఈ క్రింది ప్రశ్నలకు 10 వాక్యములకు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి. 4 x 5 = 20 మా

17. మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వమును వివరించండి.

(లేదా)

కోపం అనేక అనర్థాలకు కారణం - భిక్ష పాఠం ఆధారంగా వివరించండి.

18. పల్లెటూళ్ళు ప్రశాంత జీవనానికి పుట్టిళ్ళు. దీనిని సమర్థిస్తూ వ్రాయండి.

(లేదా)

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

19. వాల్మీకి శ్రీమద్రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన తీరును వివరించండి.

(లేదా)

శ్రీరామ సుగ్రీవుల మైత్రిని గూర్చి వివరించండి.

20. నీవు సందర్శించిన ఒక పర్యాటక ప్రాంత విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మీ పాఠశాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన స్త్రీవాద రచయిత్రులను ఇంటర్వ్యూ చేయడానికి అనుగుణమైన ప్రశ్నావళిని రూపొందించండి.

**THE END**